నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్ 1
శుక్రవారం ఏప్రిల్ 26, 2024 www.navatelangana.com

బీఫాం అందజేసిన కాంగ్రెస్ నేతలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అభ్యర్థిత్వ బీఫాం పత్రాలను గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రవి గుగులోత్ కు నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి,గద్వాల, మహబూబ్ నగర్,నారాయణ పేట జిల్లాల జడ్పీ చైర్మన్లు సరిత,స్వర్ణ సుధాకర్ రెడ్డి,వనజమ్మలతో కలిసి గురువారం వంశీచంద్ రెడ్డి సతీమణి చల్లా అశ్లేషా రెడ్డి అందజేశారు.

హన్వాడలో పోలీస్ కవాతు

- పార్లమెంట్ ఎన్నికల సజావుగా జరగాలి : ఎస్సై వెంకటేష్

నవతెలంగాణ -హన్వాడ



మండలంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సెంట్రల్ సాయుధ బలగాలు కవాతు నిర్వహించారు. హన్వాడ, వేపూరు, గుండాలగ్రామాలలో మొదటగా పోలీస్ కవాతు నిర్వహించినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు

జెఈఈలో రిషి విజయ కేతనం



మహబూబ్ నగర్ : జెఈఈ 2024 ఫలితాలలో జిల్లా కేంద్రంలోని రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన పరీక్ష ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేశారని రిషి జూనియర్ కళాశాల డైరెక్టర్ చంద్రకళ వెంకట్ తెలిపారు. గురువారం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేఈఈ ఫలితాలలో మా కళాశాల విద్యార్థి జి సాకేత్ సింగ్ 99.60 పర్సంటేజ్, కే కౌశిక్ యాదవ్ 98.87 పర్సంటేజ్, వై వినయ్ రెడ్డి 98.67 పర్సంటేజ్ సాధించినట్లు వాడు వెల్లడించారు. మొత్తం 65 మంది విద్యార్థులు అత్యుత్తమ అడ్వాన్స్ ఫలితాలు సాధించినట్లు వారు తెలిపారు.వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ఇంజనీరింగ్ విద్యకు చేరువచేసే ఇలాంటి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణంగా ఉందని తెలిపారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థల్లో మా కళాశాల విద్యార్థులు సీట్లు సాధించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, భూపాల్ రెడ్డి తాతలు పాల్గొన్నారు.

'టెట్ నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి'

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ఉపాధ్యాయులను టెట్ నుండి మినహా యించాలని, ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ఉపాధ్యాయులను బలి చేయడం సరి కాదని,టెట్ కు సంభం ధించినఅన్ని రకాల అనుమానాలను నివృత్తి చేయాలని, తద్వారా ఎన్నో రోజు లుగా ఉపా ధ్యాయులు, నిరుద్యోగులు ఎదురు చూస్తున్న పదోన్నతులు,బదిలీలు, నియామకాలు జరిపి పాఠశాల విద్యావ్యవస్థను గాడిలో పెట్టాలని టీఎస్‌యూటీఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు కె. జంగయ్య అన్నారు. గురువారం మహబూబ్ నగర్ లోని కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ ఇది ఎన్నికల కాలం అని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలన్నారు.ఉద్యోగులపై వస్తువుల పన్నులు, ఆదాయపు పన్నుల భారం అధికంగా ఉందన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరణ లేకుండా ఉద్యోగుల సంక్షేమం జరగదన్నారు. ప్రజలకు ఉపాధి,ఉద్యోగుల జీవితాలకు భరోసా ఇచ్చే ప్రభుత్వాలే మనుగడ సాధిస్తాయని ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా ప్రజల్లో కీలకమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రవికుమార్, రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్. కిష్టయ్య రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రఘుపాల్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటప్ప, రాష్ట్ర కమిటీ సభ్యులు సృజన, జిల్లా కమిటీ సభ్యులు శంకర్, జయంతి, హన్మంత్ నాయక్ లు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం : ప్రదీప్ కుమార్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ నాయకుడు ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు. హైదరాబాద్లోని గాంధీభవన్ లో గురువారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమక్షంలో ప్రదీప్ గౌడ్ కాంగ్రెస్-పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర నుంచి టికెట్ ఆశించానని, రాకపోవడంతో కొంత బాధపడి పార్టీకి దూరమైనట్లు తెలిపారు. టీపీసీసీ పిలుపుమేరకు మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు సంతోషంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.10లక్షల ఆరోగ్య తదితర పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చలా వంశీచంద్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.

నేడు మహబూబ్‌నగర్‌కు కేసీఆర్ రాక

బాలానగర్ : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు శుక్రవారం సాయంత్రం బస్సు యాత్ర లో భాగంగా మహబూబ్‌నగర్ ముఖద్వారం బాలానగర్ చౌరస్తా లో రోడ్ షో కార్యక్రమం ఉంటుందని మండల జెడ్పిటిసి జరుపల కళ్యాణి ఓ ప్రకటనలో తెలిపారు. కేసీఆర్ 26 న కేసిఆర్ పోరుబాట.. ..మహబూబ్ నగర్ రోడ్ షో... శుక్రవారం సాయంత్రం 6 గంటలకు, మహబూబ్ నగర్ వస్తున్న శుభ సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో రోడ్ షో కార్యక్రమం హాజరు కావాల్సిందిగా కోరారు. మాజీ మంత్రి వర్యులు, పార్టీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చర్లకోలా లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రేపు సాయంత్రం 04.00 గంటలకు బాలానగర్ మండల కేంద్రం లో కేసి ఆర్ గారికి పూల వర్షం తో స్వాగతం పలకడం జరుగుతుంది.కావున ఈ కార్యక్రమానికి బాలానగర్ మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు, మండల పార్టీ కమిటీ నాయకులు ,మాజి సర్పంచులు, ఎంపీటీసీలు ,పాల్గొనిఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

గిరిజన తండాలలో కాంగ్రెస్ దీవెన యాత్ర

బాలానగర్: బంజారా ఆదివాసి కాంగ్రెస్ దీవెన యాత్ర లో భాగంగా చల్లా వంశీచంద్‌రెడ్డిపార్లమెంట్ అభ్యర్థి గెలిపించాలని బాలానగర్ మండలంలో తాండ తండాలో ప్రచార కార్యక్రమాలు 6 గ్యారంటీలను తెలియజేస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వస్తే పనికి ఆహార పథకానికి రోజుకు 400 రూపాయలు కూలీలకు ఇస్తారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మళ్లీ వస్తే గిరిజన సోదరులకు రిజర్వేషన్ తీసేస్తారని రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ల పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్ మండల ఎస్టీ సెల్ చైర్మన్ బద్రునాయక్, జిల్లా ఆదివాసి గిరిజన ఎస్టీ చైర్మన్ లింగం నాయక్,జిల్లా గిరిజన ఆదివాసి కో కన్వీనర్ దశరథ్ నాయక్ , సర్పంచ్ కిషన్ నాయక్ ,పెంట్యా నాయక్ ,శంకర్ నాయక్, మహిళా కాంగ్రెస్ అనసూయ హథీ రామ్ నాయక్ , మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ ,జిల్లా కో ఆర్డినేటర్ రాంచందర్ నాయక్ ఉన్నారు.

అక్షింతలతో అభివృద్ధి జరగదు: ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ : పార్లమెంటు ఎన్నికల్లో మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థి మొదలుకొని దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ నోట వస్తున్న అక్షింతలతో అభివృద్ధి జరగదని కాంగ్రెస్ పార్టీ నారాయణపేట శాసన సభ్యురాలు పర్ణిక రెడ్డి అన్నారు. గురువారం గద్వాల నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా పరిషత్తుల చైర్మన్ లతో కలిసి ఆమె విలేకరులలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం నిర్మించాం దేశంలోని ప్రతి ఇంటికి అక్షింతలు పంపించాం బిజెపి ఓట్లు వేయాలని చేస్తున్న ప్రచారం మన సమాజాన్ని మరింత వెనక్కి తీసుకెళ్లే ప్రమాదం ఉందన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్లా వంశీ చందర్ రెడ్డికి మా నియోజకవర్గము నుండి నాకు వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజారిటీ తీసుకొస్తారని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ సరిత మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అభ్యర్థి భార్య నారాయణపేట జడ్పీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

- చివరి రోజు 19 మంది అభ్యర్థులు, 30 నామినేషన్లు దాఖలు
- నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్,
- నాగర్ కర్నూల్‌లో మొత్తం అభ్యర్థులు 34, నామినేషన్లు 53,
- మహబూబ్‌నగర్ పార్లమెంట్ నుంచి 19

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది.గురువారం చివరి రోజు కావడంతో చాలామంది నామినేషన్లు వేశారు. ప్రధాన పార్టీల కీలక నేతలతో పాటు డమ్మీ, ఇండిపెండెండ్ అభ్యర్థులు కూడా నామినేషన్లు వేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నుంచి 19మంది,నాగర్‌కర్నూల్ నుంచి 15 మంది అభ్యర్థులు మొత్తం 34 మంది అభ్యర్థులు 53 నామినేషన్లు దాఖలు చేశారు.రేపు నామినేషన్ల పరిశీలన,ఈ నెల 29 వరకూ ఉపసంహరణకు గడవు ఉన్నట్టు అధికారులు తెలిపారు.



కందనూలులో..

నవ తెలంగాణ -కందనూలు

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి గురువారం (30) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా రేపల్లె శివ (ఆర్.ఎస్) ప్రవీణ్ కుమార్ తరుపున మహేందర్ మూడవ సెట్టు నామినేషన్ పత్రాలు, స్వతంత్ర అభ్యర్థిగా పులిజాల బాలయ్య ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోతుగంటి భరత్ ప్రసాద్ తన మూడో సెట్టు నామినేషన్ పత్రాలు, యూనిటీ సెంటర్ ఆఫ్ కమ్యూనిస్ట్ రివల్యూషనరీస్ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్-లెనినిస్ట్) పార్టీ అభ్యర్థిగా బుద్ధుల శ్రీనివాసులు ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, బహుజన లెఫ్ట్ పార్టీ అభ్యర్థిగా పంబలి బాలస్వామి ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా నేడిగొండ కృష్ణయ్య తన మూడవ, నాలుగవ సెట్టు నామినేషన్ పత్రాలు, వేశారు.ఇండిపెండెంట్ అభ్యర్థిగా గాలిముడి గీత మూడోవ సెట్టు నామినేషన్ పత్రాలు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా చిన్నపాక రాములు ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా రేపల్లె శివ (ఆర్.ఎస్) ప్రవీణ్ కుమార్ తరుపున జైపాల్ యాదవ్ 4వ సెట్టు నామినేషన్ పత్రాలు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా బాకీ బాలరాజ్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు,బహుజన ముక్తి పార్టీ అభ్యర్థిగా గడ్డం విజయ్ కుమార్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా మంద జగన్నాథం ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, జై భారత్ పార్టీ అభ్యర్థిగా గుండె రమేష్ చంద్ర ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, విడుదలై చిరుతైగల్ కచ్చి పార్టీ అభ్యర్థిగా భారతి దాసరి తన రెండవ సెట్టు నామినేషన్ పత్రాలు,.బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా బీసమోల్ల యూసఫ్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు కలెక్టర్‌కు అందజేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా మాల దిలీప్ కుమార్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు,ఆర్‌సిపిఐ పార్టీ అభ్యర్థిగా నక్క పాపయ్య ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా టీ ప్రభుదాస్ రెండు సెట్టు నామినేషన్ పత్రాన్ని నామినేషన్ల పత్రాలు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా గడుసు అరుణ్ కుమార్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు,ఇండిపెండెంట్ అభ్యర్థిగా లంద బిక్షపతి తన మూడవ సెట్టు నామినేషన్ పత్రాలు, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా వంకేశ్వరం వెంకటేష్ రెండు సెట్టు నామినేషన్ పత్రాలు, స్వతంత్ర అభ్యర్థిగా పులిజాల బాలయ్య తన రెండవసెట్టు నామినేషన్ పత్రాలు, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అభ్యర్థిగా అయ్యప్ప సునీల్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా పకీర రాములు ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా టీ .బండారి విజయ్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా చింతపల్లి శివశంకర్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా చారకొండ కృష్ణమ్మ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, దాఖలు చేశారని తెలిపారు. నామినేషన్ల చివరి రోజు గురువారం 19 మంది అభ్యర్థులు 30 నామినేషన్లు సమర్పించారని కలెక్టర్ తెలిపారు.నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి నామినేషన్ల చివరి రోజు నాటికి మొత్తం 34 మంది అభ్యర్థులు 53 నామినేషన్లను సమర్పించారని కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ నుంచి 19మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్టు కలెక్టర్ రవికుమార్ తెలిపారు.

అన్నం పెట్టే కేసీఆర్ కావాలా ...మోసం చేసే మోడీ కావాలా

- మహబూబ్ నగర్ పార్లమెంట్ సెగ్మెంట్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి గా నామినేషన్
- బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



మహబూబ్‌నగర్‌లో..

అన్నం పెట్టే కెసిఆర్ కావాలా... మోసం చేసే మోడీ కావాలా. రామాలయం పేరుతో ప్రజల నెత్తిపై అక్షింతలు చలితే రాష్ట్ర ప్రజలు నిన్ను ఆశీర్వదించరు. ఎన్నికలు ఏవైనా గెలిచేది టీఆర్ఎస్ పార్టీనే. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కార్యకర్తలు అండదండగా ఉండాల్సిన అవసరముందన్నారు. శాసనసభ ఎన్నికల్లో ప్రజలు మోసపోయారని పార్లమెంట్ ఎన్నికల్లో అధికార ప్రతి కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ల సహకారంతో మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొంది మా అధినేత కెసిఆర్ బహుమతి గా ఇస్తానని మన్నె శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే లు లక్ష్మా రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో మన్నె శ్రీనివాస్ రెడ్డి తన నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రవి నాయక్ కు అందజేశారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేసిందన్నారు. ఉచిత హామీలు ఇచ్చి ప్రస్తుతం నెరవేర్చడం లో పూర్తి గా విఫలం చెందిందని మన్నె శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికే ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చిందని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే మళ్లీ కెసిఆర్ ను ముఖ్య మంత్రి అవుతారన్నారు. కెసిఆర్ పదేళ్ల అధి కారం లో తెలంగాణ ఎంతో అభివృద్ధి లోకి వచ్చిందని రైతుల కోసం సాగు నీరు, ప్రజల దాహార్తి తీర్చేందుకు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు అందించారన్నారు. రైతుల పండించే పంటలకు నిరంతరం కరెంట్ సరఫరా చేసి ఎకర పొలం కూడా ఎండిపోకుండా కెసిఆర్ చర్యలుతీసుకున్నారని మన్నె పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమానికి తన సొంత గ్రామం నావాబ్ పేట మండలం గురుకుంట సాయిబాబా ఆలయం కుటుంబ సభ్యుల తో కలిసి మన్నె శ్రీనివాస్ రెడ్డి పూజలు చేశారు.

మన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ

- పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ భూమయ్య

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ప్రమాదంలో పడిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పాలమూరు విశ్వవిద్యాలయం అన్నారు. గురువారం పూలే అంబేద్కర్ జయంతుల సందర్భంగా భారత రాజ్యాంగానికి ఎదురవుతున్న సవాల్ అంశంపై సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కెవిపిఎస్,టిపిఎస్ కే, డి బి ఎస్ యు, ఆవాజ్, వృత్తి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సదస్సు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లెల మాణిక్య రాజు అధ్యక్షత వహించారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ భూమయ్య మాట్లాడుతూ, మన రాజ్యాంగం మహోన్నతమైనదని 60 దేశాల రాజ్యాంగాలను పరిశీలన చేసి రూపొందించిన రాజ్యాంగం అన్నారు. రాజ్యాంగ పీఠికలో భారత ప్రజలందరికీస్ఫూర్తిదాయకంగా ఉంది అన్నారు. లౌకికతత్వం ప్రజాస్వామ్యం, సామ్యవాదం లాంటి మహోన్నత లక్ష్యసాధనకు ఉద్దేశించబడిందన్నారు. ఇలాంటి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే ఎస్సీ ఎస్టీ బీసీలకు విద్యార్థులు చదువుకునే అవకాశాలు, ఉద్యోగాలు పొందే అవకాశం, పై ఉన్నత స్థానానికి ఎదిగే అవకాశం మన రాజ్యాంగంలో కల్పించబడినది వారు తెలిపారు. భారత రాజ్యాంగం కుల,మత, ప్రాంతాలకు, అతీతమైనది, అన్ని మతాల వారికి స్వేచ్ఛ, సమానత్వం ప్రచారం చేసుకునే హక్కును కల్పించబడినది. కావున మనమందరము రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు . జి ఎం పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ 1947 నుంచి 2014 వరకు రాజ్యాంగానికి జరిగిన మార్పులు సమాజ అవసరానికి ఉపయోగపడ్డాయి వారు అన్నారు. కానీ 2014 నుంచి 2024 వరకు రాజ్యాంగానికి జరిగిన మార్పులు చాలా ప్రమాదకరమైన అన్నారు. కేంద్రంలోని ప్రభుత్వాన్ని కూడా మార్చాల్సిన అవసరముందన్నారు. మార్పు అనేది మానవ వికాసానికి తోడ్పడాలని తెలిపారు. ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానం. కానీ దేశంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, ఉద్యమాలు చేస్తే, మాట్లాడితే దేశద్రోహులు అంటున్నారు. మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం లోని హక్కులు మొత్తం ధ్వంసం చేస్తూ ప్రజల హక్కులను అరిస్తారన్నారు. ఈ సభలో కేవీపిఎస్ జిల్లా కార్యదర్శి, టిపిఎస్కే జిల్లా కార్యదర్శి కురుమూర్తి, డిబిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఏం ఆనందు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పద్మ, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఖయ్యూం మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కేవీపిఎస్ జిల్లా నాయకులు లక్ష్మీదేవి, వెంకట్ రాములు, బాలరాజు, ఆది విష్ణు, వేణు డిబిఎస్‌యు టీపీఎస్కే నాయకులు బాలయ్య, నాగన్నకృష్ణ,లలితమ్మ, పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల టాపర్లను సన్మానం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ ఇంటర్ విద్య కార్యాల యంలో ఫలితాల వెల్లడి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశా లల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ల సమక్షంలో సన్మానించారు. జిల్లా స్థాయిలో అత్యధికా మార్కులు పొందిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు రిషిక, (ఒకేషనల్), బాలికల జూ. కళాశాల, మహబూబ్ నగర్ 982/1000, శ్యాం సుందర్ (ఒకేషనల్) , కో-ఎడ్యుకేషన్ కళాశాల జడ్చర్ల 980/1000, సోహా (ఎంపీసీ) బాలికల జూ. కళాశాల, మహబూబ్ నగర్ 973/1000, సానియా బేగం (బైపిసీ) , కో-ఎడ్యుకేషన్ కళాశాల జడ్చర్ల 971/1000, షేక్ ఎం.డీ కిర్మానీ (బైపిసీ) , కో-ఎడ్యుకేషన్ కళాశాల జడ్చర్ల 968/1000, ఎస్. సాయి రాం (ఒకేషనల్) , కో-ఎడ్యుకేషన్ కళాశాల జడ్చర్ల 968/1000 ఉన్నారని వారు తెలిపారు. కష్టపడితే ప్రవేట్ కళాశాలలో కాదు ప్రభుత్వ కళాశాలలో కూడా మంచి మార్కులు సాధిస్తారని దానికి ఇది నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మహిళలను లక్ష అధికారులను చేయడమే రాహుల్ గాంధీ లక్ష్యం : వంశీచందర్ రెడ్డి

మిడ్జిల్ : భారతదేశంలో ఉన్న మహిళలందరినీ లక్ష అధికారులు చేయడమే రాహుల్ గాంధీ లక్ష్యమని ప్రతి మహిళకు సంవ త్సరానికి లక్ష రూపా యలు మహిళల బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని, ఉపాధి హామీ కూలీలకు ప్రతిరోజు 400 రూపాయలు కూలి చెల్లిస్తామని, ప్రజల ందరూ కాంగ్రెస్ పార్టీకి మద్ద తు ఇవ్వాలని పాల మూరు ఎంపీ అభ్యర్థి వంశిధర్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురు వారం మండలంలోని బైరం పల్లి,కంచనపల్లి దోనూర్, సింగం దొడ్డి, వస్పుల, వల్లభురావుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచా రాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, మండల నాయ కులు మల్లికార్జున రెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకపోతున్న చల్లా వంశీచంద్‌రెడ్డి

- ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూయిస్తా
- సీబ్ల్యూసీ మెంబరు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



మచ్చలేని నాయకుడిగా పేరుండి కల్వకుర్తి టికెట్‌ను తృణప్రాయంగా వదులుకొని మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థిగా బరిలో నిలిచిన చల్లా వంశీచంద్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో కలసి ఆయన చేస్తున్న ప్రచారం ఊపందుకున్నది. సబ్బండ వర్గాలను కలుపుకొని జన ఆశీర్వాదాలతో ముందుకు కదులుతూ... పాలమూరు ఎంపీగా గెలిపిస్తే.. అభివృద్ధి చేసి చూయిస్తానని ఆయన బరోసా ఇచ్చారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రతినిధి బృందంతో మాట్లాడుతూ... దేశంలోని యువతే ప్రధానమని నమ్మే వాడిలో నేను ఒకడిని. ఎంబీబీఎస్ చదువుతూనే రాజకీయాలకు వచ్చిన నేను దృఢమైన సంకల్పంతో ప్రజల సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రజాప్రతినిధిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చానని చెబుతున్నారు.అయితే రాజకీయాలు మారిపోతున్నాయి. ప్రధానంగా అభద్దపు హామీలు రెచ్చగొట్టే ప్రసంగాలు, గొప్పోల్లకే పెద్ద పీట వేస్తున్న తరుణంలోనే రాజకీయ ప్రవేశం చేశాను. నా ద్వారా ఏ చిన్న మార్పు జరిగినా నేను గర్వంగానే బావిస్తాను. వైద్యపరంగా జరిగే చికిత్స ఒక మైలు రాయి అయితే రాజకీయ ఆర్థిక సమానత్వం కోసం పనిచేయాలని అనుకున్నాను. అందుకే ముందుకు సాగుతున్నాను. రాజకీయ విషసంస్కృతిని సాగనంపేదాక విశ్రమించేది లేదన్నారు.. ప్రత్యర్థులు ఎంత వెనక్కి లాగినా... ఎంత అబద్ధపు ప్రచారం చేసినా.. వాటన్నింటిని ఛేదించుకొని ప్రజా క్షేత్రంలోనే ఉండదల్చుకున్నాను. గత పాలకులు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదు. ముఖ్యంగా పెద్దనోట్ల రద్దు ద్వారా నల్లదనాన్ని వెలికి తీసి ప్రతి భారతీయుని ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామన్నారు. 10 చేళ్లయినా అది జరగలేదు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి బడా పారిశ్రామిక వెత్తలకు అప్పజెప్పి లక్షలాది మందిని రోడ్డున పడేస్తున్నారు. జిల్లా కేంద్రంలో అనేక పరిశ్రమలు పెట్టే అవకాశాలున్నాయని తెలిపారు. పారిశ్రామిక కారిడార్ మాటే ఎత్తడం లేదు. ముఖ్యంగా జిల్లాకు కేంద్రం నుంచి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని అందుకే ఈసారి కాంగ్రెస్‌ను అధిక మేజార్టీతో గెలిపించి జిల్లాను అభివృద్ధి చేసుకుందామని వారు పిలుపునిచ్చారు.



మిడ్జిల్‌లో..

కేసీఆర్‌కు పాలమూరుకు వచ్చే హక్కు లేదు: హర్షవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబ్ నగర్



ముఖ్యమంత్రి ఓడెలో ఉండి పాలమూరుకి అన్యాయం చేసిన కేసీఆర్ కు పాలమూరు వచ్చే హక్కు లేదని, ఓట్లు అడిగే దిక్కు లేదని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమానికి ద్రోహం చేస్తున్నారని నెపంతో మిమ్మల్ని కరీంనగర్ ఎంపీగా నిలబడకుండా చేస్తే ఇక్కడికి పాలమూరుకు వచ్చి నిలబడితే కొత్త వ్యక్తిని చూడకుండా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడుతున్నావని గెలిపించినటువంటి పాలమూరు ప్రజలకు మీరు నిండా మోసం చేశారని ఆరోపించారు. కనీసం ముఖ్యమంత్రి అయ్యాక అయినా అదనంగా ఒక్కటంటే ఒక్క ప్రయోజనకరమైన పని చెయ్యలేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ మీడియా సెల్ కన్వీనర్ బెనర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి చేరికలు

నవతెలంగాణ మిడ్జిల్

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల నాయకులు నిఖిల్ రెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, భోంచే సత్యనారాయణ మండల నాయకులు బంగారు, వివిధ గ్రామాల కేంద్రం నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

IN THE COURT OF THE PRL
JUNIOR CIVIL JUDGE
AT MAHABUBNAGAR
I.A.NO. 676 OF 2023
IN
O.S.NO. 61 OF 2022

Between;
Salla Srinivasulu
And
....Petitioner/Plaintiff
Pedda Narsimha reddy and others
....Respondent/Defendants

NOTICE

To,
3. Shyamsunder Reddy s/o not known, age 55 yrs, Occ; Business, R/o E/225/15/18 B, Christianpally, Opp; Fathima school Mahabubnagar dist.

The above named Plaintiff has filed suit for issue of permanent injunction against you, the same has been posted on 30- 04-2024 for your appearance in the hon'ble Principle Junior Civil Judge at Mahabubnagar, if you failed to appear before the above court on 30-04-2024 at 10-30 A.M., the case will be decided on exparty.

(BY ORDER OF THE COURT)
V. VEERA BRAHMA CHARY
B.Sc., B.L.
ADVOCATE
MAHABUBNAGAR-509001.

నవతెలంగాణ
2
వనపర్తి
శుక్రవారం | ఏప్రిల్ 26, 2024 | www.navatelangana.com

ఇంటర్ ఫలితాల్లో.. ప్రతిభ కాలేజీ విద్యార్థుల ప్రతిభ



ఆత్మకూరు : 2024 ఇంటర్ ఫలితాలు ప్రతిభ ఒకేషనల్ జూని యర్ కళాశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకులతో విజయకేతనం ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగంలో నిహారిక 973/ 1000 జిల్లా మొదటి టాపర్గా విజయకేతనం ద్వితీయ సంవత్సరం ఎంఎల్‌టీ విభాగంలో సంధ్య 961/ 1000 జిల్లా మొదట టాపర్గా విజయకేతనం .మొదటి సంవ త్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూటీలో విభాగంలో ఎం. లక్ష్మి 480 / 500 జిల్లా మొదటి టాపర్గా విజయకేతనం డీ. సువర్ణ 476 / 500 జిల్లా రెండవ టాపర్‌గా నిలిచారు. మొదటి సంవత్సరం ఎంఎల్‌టీ విభాగంలో సౌమ్య 466/500 జిల్లా మొదట టాపర్గా , పీ. జయలక్ష్మి 460/500 జిల్లా రెండవ టాపర్గా, జిల్లా టాపర్‌గా మంచి మార్కులు సాధించినందుకు ప్రిన్సిపాల్ ఎండీ షబ్బీర్ , ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సభ్యులు అభినం దించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఏం.డీ షబ్బీర్ విద్యార్థులను సన్మానించి అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



పెబ్బేరు : పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామ సమీపంలో శాఖపురం (వై) నుంచి ఇసుక తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లులను గురువారం పట్టుకున్నట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు తెలిపారు. ట్రాక్టర్లకు సంబంధించి ధ్రువపత్రాలు లేకపోవడంతో సీజ్‌చేసినట్లు వాసుదేవరావు ఈ సందర్భంగా తెలిపారు.

చెప్పింది రూ. 300లు.. ఇచ్చింది రూ.200ల కూలి

- వ్యవసాయ కార్మిక బృందానికి కూలీల మొర
- గోపాల్పేట మండలంలో బృందం పర్యటన



వనపర్తి : ప్రతిరోజు కూలీలకు రూ.300ల ప్రభుత్వం ఇస్తుందని చెబుతున్నారు కానీ... పనిచేస్తున్న మాకు మాత్రం రూ.200 రూపాయలే అందజేస్తున్నారని ఉపాధి హామీ కూలీలు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ నాయకులకు మొరపెట్టుకున్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న ఉపాధి పర్యటనలో భాగంగా గోపాల్పేట మండలం ధర్మ తాండ, పాటిగడ్డ తాండ, చెన్నూరు గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పని ప్రదేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీలు తాము ఉపాధిలో ఎదుర్కొంటున్న సమస్యలను పర్యటక బృందానికి తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద రోజువారీగా కనీసం నాలుగు గంటలు, వారు ఇచ్చిన కొలతల ప్రకారంగా పనిచేయాలంటే 44 డిగ్రీల ఉష్ణోగ్రతలో పనిచేస్తున్నామన్నారు. ఇంత ఎర్రటి ఎండలో పనిచేసినా, ప్రభుత్వం రూ.300 కూలి ఇస్తామంటుంటే.. తమకు మాత్రం రూ.200 లకు మించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూముల్లో పనులు లేనందున మరి ఇంత తీవ్ర ఎండలు ఉన్నందున ప్రతి కూలి మనషి కి కనీసం రూ.600లు, సమ్మర్ అలవెన్స్‌లను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. గంపా, పారా, గడ్డపారలకు రోజువారిగా 20 రూపాయల చొప్పున ఇవ్వాలన్నారు. ప్రతి మనిషికి 100 రోజుల పని కల్పించాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు,రాజేందర్, టీక్యా, దేవమ్మ కూలీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థికి ఎన్‌పీఆర్‌డీ మద్దతు



వనపర్తి : నాగర్‌కర్నూలు బీఆర్ఎస్‌పార్టీ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వనపర్తి జిల్లా (ఎన్.పి.ఆర్.డీ) ఇండియా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో మద్దతు గెలుపును కృషి చేస్తామని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త యాదగిరి పిలుపునిచ్చారు. వనపర్తి మండల కేంద్రంలో ఎన్.పి.ఆర్.డీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగుల అందరూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బలపరిచిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. వనపర్తి నియోజకవర్గంలో 11000పై చిలుకు వున్న వికలాం గులు ప్రతిఇంటికి ప్రతి మండల కమిటీ సభ్యులు వెళ్లి ప్రతి వికలాంగుల ఓటు, వాళ్ల కుటుంబ సభ్యుల ఓట్లు బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కు మార్‌కు వేయించి, భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి వికలా ంగుడు తీసుకోవాలని బెస్త యాదగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జనార్ధన్, కార్యదర్శి విజయ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మదిలేటి, జిల్లా ఉపాధ్యక్షుడు గోపీనాథ్, జిల్లా మహిళా కార్యదర్శి అన్నపూర్ణ, సహాయ కార్యదర్శి రమ్మి, గోవిందమ్మ మహేశ్వరి, రాజు పాల్గొన్నారు.

రామాంజనేయులు కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం

-బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లా, గండీడ్ మండలం, పగిడ్యాల గ్రామానికి చెందిన బంటు రామాంజనేయులు అన్యాయం చేసిన వారి పక్షాన బాధితులకు అన్యాయం చేస్తున్న ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత న్యాయ సంఘీభావ కమిటీ నాయకులు కోరారు. గురువారం స్థానిక టి ఎఫ్ టి యు కార్యాలయంలో కుల్ల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జే చక్రవర్తి మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లా గండేడ్ మండలం పగడాల గ్రామానికి చెందిన బంటు రామాంజనేయులు (ముదిరాజ్) అదే గ్రామానికి చెందిన అన్నాసారం కృష్ణారెడ్డి వద్ద గత మూడు సంవ్సరాలుగా బోరు బండిపై పని పనిచేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ మూడు సంవత్సరాలకు సంబంధించిన నెలకు పదివేలు చొప్పున జీతము ఇవ్వలేదని,. రామాంజనేయులుకు భూమిపై క్రాప్ లోన్ డబ్బులు లక్షన్నర వస్తే వచ్చిన రోజే కృష్ణారెడ్డి తన అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేసుకున్నాడని, మొత్తంగా నాలుగు ఐదు లక్షలు కృష్ణారెడ్డి వద్ద ఉన్నందువలన అతనిపై తప్పుడు కేసులతో ఆరోపిస్తే ఆత్మహత్య చేసుకున్నాడని వారు ఆరోపించారు. రామాంజనేయులు ఇంటి నిర్మాణం చేసేటప్పుడు మొత్తం డబ్బులు ఇస్తానని చెబుతూ వచ్చాడు. కానీఈ మొత్తం డబ్బులను ఎగ్గొట్టడానికి రామాంజనేయులుపై డీజిల్ దొంగతనం నేపం మోపారు. దొంగతనం ఒప్పుకోకపోవడంతో తేది: 07-03-2 024న రామాంజనేయులు ఇంటికి వచ్చి మన్యపు రెడ్డి వేధింపులు, టార్చర్ పెట్టడంతో వేధింపులకు తట్టుకోలేక ఆవేదనకు గురై గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని తల్లి వెంకటమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. యువకుడు చనిపోయిన ఆవేదనలో డెడ్ బాడీతో గ్రామ ప్రజలు నిందితుడు ఇంటి ముందు నిరసన తెలిపారని పోలీసులు ఇదే అదునుగా నిందితుల వత్తిడితో 11మంది బాధితులపై కౌంటర్ కేసులు నమోదు చేసి ఈ అన్యాయాన్ని అడగకుండా అణచివేశారని గౌరగల్ల కృష్ణ అంబేద్కర్ సంఘం నాయకులు ఆరోపించారు. రామాంజనేయులు కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంకా పూలే అంబేద్కర్ సంఘం నాయకులు గౌరగళ్ళ కృష్ణ , దళిత బహుజన శ్రామిక యూనియన్ నాయకులు ఎర్ర కృష్ణయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు వై అచ్చన్న, బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్, నాయకులు విజయ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ గోవింద్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఎర్ర మోహనకృష్ణ,మృతుని తల్లి వెంకటమ్మ , అక్కలు శ్రీశైల, లక్ష్మమ్మ రామంజమ్మ బావలు లాలయ్య కృష్ణయ్య , శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదంతో గద్దెనెక్కాలన్న బీజేపీని ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి జబ్బార్



వనపర్తి : ప్రజా సమస్యలు గాలికొదిలి.. మదన్మాదంతో గద్దె ఎక్కాలనుకుంటున్న బీజేపీని పార్ల మెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జబ్బార్ లు పిలుపునిచ్చారు. గురువారం కొత్తకోట పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, విదేశీ బ్యాంకులో దాచుకున్న నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు నగదు జమ చేస్తామన్న బీజేపీ హామీలన్నింటిని మర్చిపోయిందన్నారు. మళ్లీ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో మత విద్వేశాలు రెచ్చగొడుతూ మూడోసారి అధికారంలోకి రావాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని విమర్శించారు. దళితులు, గిరిజనులు, ఆదివాసులు, మైనారిటీ రిజర్వేషన్లను రద్దు చేస్తామని , తద్వారా కుల, మతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లను కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నదని దుయ్యబట్టారు. దేశ విదేశాలు పర్యటించిన ప్రధాని మోదీ మణిపూర్లో మాత్రం మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారాలు చేసి అమానుష ఘటనలు జరిగిన మణిపూర్‌ను ఎందుకు సందర్శించలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో భువనగిరి పార్లమెంట్‌లో సీపీఐ(ఎం) ఒంటరిగా బరిలో నిలిచిందని, మిగతా 16 పార్లమెంట్ స్థానాల్లో ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. తమకు దేశంలో 400 సీట్లు ఇస్తే దేశంలో రిజర్వేషన్లు రద్దు చేస్తామనే నినాదంతో బీజేపీ ప్రజల్లోకి వెళ్ళటం సిగ్గుమాలిన చర్యని ఎద్దేవాచేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు, అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బొబ్బిలి నిక్సన్, బీ వెంకటేష్, ఆర్ ఎన్ రమేష్, ఎస్. అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో మేడే జరుపాలి

- మే డే స్ఫూరిగా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి
- సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- లోక్ సభ ఎన్నికలపై ముద్రించిన పుస్తకాల ఆవిష్కరణ



నవతెలంగాణ - వనపర్తి : ప్రతి గ్రామం, ప్రతి పట్టణం, మండల కేంద్రాల్లో మేడే ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ సమావేశం ఎం. రాజు అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పుట్ట ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు సీఐటీయూ రాష్ట్ర కమిటీ ప్రింట్ చేసిన పుస్తకాలను విడుదల చేశారు. కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించండి. లోక్ సభ ఎన్నికల్లో వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించాలనే బుక్ లెట్స్ ను విడుదల చేశారు. అనంతరం జిల్లా కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మే డే ను వనపర్తి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో గ్రామాలలో మే ఒకటో తేదీన విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులను పార్లమెంటు ఎన్నికల్లో మే 13న ఓడించాలని అన్నారు. మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడుదారుల పాలకవర్గాల దోపిడీ, దాడులు, అణిచివేతలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించుకుంటూ వర్గ ఐక్యతను కాపాడుతున్న శ్రామిక ప్రజలకు సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే శుభాకాంక్షలు తెలుపుతున్నదని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో ఆర్థిక అసమానతలు తీవ్ర స్థాయికి చేరాయని, కార్పొరేట్ సంస్థలకు 15 లక్షల కార్పొరేట్ టాక్స్ మాఫీ చేశారన్నారు. బ్యాంకులకు కార్పొరేట్ సంస్థల యొక్క అప్పులను 16 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేశారన్నారు. పేదలను కొట్టి పెద్దలకు దోచి పెట్టారని విమర్శించారు. ముఖేష్ అంబానికి 11 లక్షల 60000 కోట్ల రూపాయల సంపద ఉందని, గౌతమ్ ఆదాని కీ రూ.7 లక్షల నాలుగు వేల కోట్ల సంపద ఉందన్నారు. దేశ జనాభాలో దాదాపుగా 21.20 శాతం మందికి రోజుకి రూ160ల కన్నా తక్కువ సంపాదనతో జీవితాలు వెల్లదీస్తున్నారని అన్నారు. మరోవైపు దేశంలో 19 కోట్ల మంది ప్రజలు ఆకలితో అల్లాడుతున్నారన్నారు. ఆకలి సూచిలో 111వ స్థానంలో భారతదేశం ఉందని, మహిళల్లో 53 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారని వివరించారు. మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినం, కార్మిక చట్టాలు, హక్కులను రక్షించుకోవాలని, కార్మిక వర్గ ఐక్యతను మరింత బలపరుచుకోవాలని సూచించారు. మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని, కార్మిక వ్యతిరేక, కార్పొరేటు మతోన్మాద బిజెపి పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాల్సిన బాధ్యత కార్మిక వర్గానికి ఉందని అన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గంధం మదన్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటయ్య, రాములు, ఉషన్న ,బాల గౌడ్, గంధం రవి తదితరులు పాల్గొన్నారు.

దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు



నవతెలంగాణ - వనపర్తి : నివాస యోగ్యమైన ప్రాంతాల్లో దోమలు పుట్టకుండా కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ అధికారి డాక్టర్ శ్రీనివాసులు సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం లో ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరి ంచుకొని జిల్లా డిప్యూటి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. శ్రీనివాసులు జెండా ఊపి ర్యాలీని ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాఫిలిష్ ఆడాదోమ కుట్టుట వలన మలేరియా జ్వరం వస్తుందన్నారు. దోమ లు 4 రకాలు అని, అనాపిలిస్ దోమ నుంచి మలేరియా జ్వరం, క్యూలెక్స్ దోమ నుండి భోదకాలు, మెదడు వాపు వ్యాధి, అడిస్ దోమ నుండి డెంగీ, చికెన్ గునియా, మన్సూనైడ్స్ దోమ నుండి బోదకాలు,దోమలు మూతలు లేని నీటి నిల్వ లో మాత్రమే గ్రుడ్లు పెడతాయన్నారు. అవి పెరిగి పెద్దదాయ్ ఇంటి లోపలి కి ప్రవేశించి మనిషి రక్తం పీలుచుతాయన్నారు. వీటితో మలేరియా, డెంగీ చికున్ గున్యా, మెదడు వాపు , భోదకాలు వ్యాధులు వస్తాయన్నారు. వ్యాధి గ్రస్తుల నుంచి ఆరోగ్య వంతులకు వ్యాపిస్తాయని తెలిపారు. దోమలు కుట్టకుండా, పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలన్నారు. పనికి రాణి పాత్రలు, పాత టైరులు, కొబ్బరి చిప్పలు, పగిలి పోయిన టోట్లు, పగిలి పోయిన బకెట్స్ ఇంటి పరిసరాలలో నీరు లేకుండా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. దోమతేరాలు వాడడం అలవాటు చేసుకోవాలన్నారు. మలేరియా వ్యాధి గ్రస్తుల ను గుర్తించడం, రక్త పరీక్ష ల ద్వారా నిర్ధారణ చేయడం, పూర్తి చికిత్స తగిన ఏర్పాటు లు చేయడం, యాంటీ లార్వా ఆపరేషన్స్ చేయడం, ఫాగ్గింగ్ చేయడం, మొదలగు నావి మలేరియా వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎం ఓ కుమార స్వామి, సీ.హెచ్.ఓ శ్రీనివాసాజీ, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్స్ మధు, బాల స్వామి, ఎం పీ హెచ్ ఈ ఓ చంద్రయ్య, , సూపర్వైజర్ మహేష్ , హెల్త్ అసిస్టెంట్ ఏ ఎన్ ఎం లు, కళాశాల లెక్చరర్లు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ పురవీధుల గుండా ఆశా కార్యకర్తల చే ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి వినిల రాణి, సీహెచ్‌ఓ జ్యోతి, హెల్త్ సూపర్వైజర్స్ సూర్య నారాయణ, వెంకటసుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ లు రాజశేఖర్, తిరుపతయ్య, ఏఎన్ఎంలు వెంకటమ్మ, జయశ్రీ, మౌనిక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు మండలం పరిధిలోని తిపుడం పల్లి గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల అంతం మన అందరి పంతం.. పొగాకు పొగ, దోమలకు సెగ , దోమలకు నిల్వ నీరు, దోమలకు పుట్టినిల్లు, స్వచ్ఛభారత్ పాటిద్దాం, దోమలను అభివృద్ధిని అరికడదామని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్, డాక్టర్ వసంత, డా . నిస్సార్,డాక్టర్ సురేష్ కుమార్, సూపర్వైజర్ సురేందర్ గౌడ్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





మాల జన సంఘం నూతన కమిటీ ఎన్నిక

అమరచింత : అమరచింత మునిసిపాలిటీలో ని భగత్ సింగ్ నగర్ లోని మాల వీధిలో గురువారం మాల జన సంఘం నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వి. వెంకట్ రాములు, ఉపాధ్యక్షులుగా పి రాములు, వి. విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శిగా కె. వెంకటస్వామి, సహాయ కార్యదర్శులుగా నరేష్, శేఖర్, భార్గవ్, కోశాధికారిగా రామస్వామి లను ఎన్నుకున్నారు. అదేవిధంగా 11 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు ఆ సంఘం నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వి వెంకట్ రములు, కె. వెంకటస్వామిలు ఒక ప్రకటనలో తెలిపారు.

సలేశ్వరం జాతరలో జిల్లా పోలీసుల సేవలు

జోగులాంబ గద్వాల : నాగర్ కర్నూల్ జిల్లా సలేశ్వరం జాతరలో బందోబస్తులో ఉన్న జోగుళాంబ గద్వాల జిల్లా పోలీసులు దర్శనానికి వచ్చిన భక్తుడికి ఫిట్స్ రాగ అక్కడే ఉన్న జిల్లా పోలీసులు వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించీ దర్శనానికి వచ్చిన భక్తుడిని ప్రాణాపాయం నుండ కాపాడి సురక్షితంగా పంపించారు. తల నిలాలు సమర్పించే ప్రదేశంలో దర్శనానికి వచ్చిన చెంచు పెంట కు చెందిన శివ అక్కడే ఫిట్స్ వచ్చి కింద పడిపోగా అక్కడె విధులలో ఉన్న జిల్లాకు చెందిన సాయుదదళ సిబ్బంది వెంకట్రములు, రాముడులు వెంటనే స్పందించి ప్రథమ చికిత్స చేసి ప్రాణాపాయం నుంచి కాపాడి భక్తుడు మేలుకున్న తర్వాత సురక్షితంగా వెళ్లేటట్లు సేవలు అందించారు. ఈ సంఘటనను చూసిన అక్కడి ప్రజలు జిల్లా పోలీస్ సిబ్బంది అందించిన సేవలపై హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ రితిరాజ్ సిబ్బందిని అభినందించారు.

సంతకాల సేకరణ

మరికల్ : మండలకేంద్రంలోని రాయిచూర్ వెళ్లే రహదారిలోని 757 సర్వే నంబర్‌లో ఉన్న ఇంటర్నల్ రోడ్డును గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేశారంటూ .. గురువారం మరికల్ మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో కాలనీవాసుల సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు పీ.వెంకటేష్ మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రంలో ఇంటర్నల్ రోడ్డును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా , మండల స్థాయి అధికారులను కోరారు. మరికల్ గ్రామంలోని కట్టెల మిషన్ కాలింగ్‌కి వెళ్లే ప్రధాన రహదారిని గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించి కబ్జా చేసి రాత్రివేళలో దుకాణాలు ఏర్పాటు చేయడంతో కాలనీకి వెళ్లడానికి కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. గతంలో తెలుగుదేశం హయాంలో ఈ రోడ్డుకు ఉపాధి హామీ పథకం కింద మట్టి రోడ్లు కూడా వేయడం జరిగిందని గుర్తు చేశారు. రాయచూరు ప్రధాన రహదారిలోని ఈ ఇంటర్నల్ రోడ్డును రాజకీయ నాయకులు కబ్జా చేశారని పేర్కొన్నారు. గతంలో రోడ్డు నుంచి మౌలాలీ మసీదు నుంచి అటు ఇబ్రహీంపట్నం, ఇటు కిష్టం పల్లి వెళ్లే రహదారి ఉందన్నారు. ఈ రహదారికి 33 ఫీట్ల రోడ్డు ఉందని అన్నారు. ఈ రహదారిని గూగుల్ మ్యాప్‌లో అధికారులు పరిశీలించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.సంతకాల సేకరణ అనంతరం మరికల్ తహసీల్దార్, కలెక్టర్‌కు కాలనీవాసుల ఆధ్వర్యంలో అందజేయనున్నట్లు తెలిపారు. ఇంటర్నల్ రోడ్డు సమస్యను పరిష్కరించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం, నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కాలనీవాసుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ సంతకాల సేకరణలో కాలనీవాసులు రాజేశ్వర్ రెడ్డి, వీరన్న, వెంకటన్న అబ్దుల్ ,అంజమ్మ , లక్ష్మారెడ్డి , శ్రీనివాసులు , నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి పండుగకు విరాళం అందజేత

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వేడుక రావు పల్లి గ్రామంలో గురువారం గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు బొడ్రాయి పండుగను గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో జడటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం గ్రామ పెద్దలకు జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ 25,116 రూపాయలను అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ మంగమ్మ అమృత్ నాయక్, ఉప సర్పంచ్ శ్రీధర్ రావు, పోరాసు నిరంజన్ ,వర్థ్యం శ్రీను, వర్థ్యం రవి, పల్లపు చంద్రశేఖర్, ఏ రాజు నాయక్ మహేష్ బల్దియా నాయక్ తదితరులు ఉన్నారు.

నేడు బిఆర్ఎస్ మండల స్థాయి సమావేశం

కోడేరు : మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు భీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటన తెలిపారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి సమావేశాన్ని మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రక్కనగల మైదానంలో ఉదయం 9 గంటల30 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యుడు బీరం హర్షవర్ధన్ రెడ్డి, కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆంజనేయులు గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు, దూ రెడ్డి రఘువరన్ రెడ్డి, విండో చైర్మన్ చిన్నారెడ్డి, ఎంపీపీ కొండా రాధాసుధాకర్ రెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.

మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్..

- భాదిత రైతుకు 10వేల ఆర్థిక సాయం.

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలం జగనలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఠాగూర్ తండాకు చెందిన రైతు రామావత్ మేగ్యా నాయక్ కు చెందిన రెండు గడ్డివాములు, ఒక బుడ్డ పోల్లు వాములు బుధవారం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యాయి. రైతుకు సుమారు 50 వేలకు పైగా నష్టం జరగడంతో విషయం తెలుసుకున్నా జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి సొంతంగా 10వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి నాయక్, నాను నాయక్, తండావాసులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పండుగలు పూర్వీకుల చిహ్నాలు

- ఎమ్మెల్యే డాక్టర్ కె రాజేష్ రెడ్డి

నవతెలంగాణ -తెలకపల్లి

పండుగలు పూర్వీకులు అందించిన ఆధ్యాత్మిక ఆచార సాంప్రదాయ చిహ్నాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కే రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని జమిస్తాపూర్ గ్రామంలో కురుమల ఆరాధ్యదైవం బీరప్ప పండుగలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, గౌరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సూర్య బాల గౌడ్, మాజీ ఎంపీటీసీలు సర్పంచులు కురుమల మత పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

బీఎస్పీ మహిళ జిల్లా కన్వీనర్ సృజన

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రానికి చెందిన బి ఎస్ పి నాగర్ కర్నూల్ జిల్లా మహిళా కన్వీనర్ సృజన గురువారం బిఆర్ ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సమక్షంలో ఆమె పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బి ఆర్ఎస్ విధానాలు నచ్చి బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం పార్టీలో చేరుతున్నానని ఆమె అన్నారు. ఆమె వెంట మరి కొంతమంది కార్యకర్తలు, బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | ఏప్రిల్ 26, 2024 | www.navatelangana.com



27న కేసీఆర్ రోడ్ షో

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం, గులాబీ దళపతి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈనెల 27న జిల్లా కేంద్రంలో రోడ్ షో నిర్వహిస్తారని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా శనివారం సాయంత్రం 6గంటలకు జిల్లా కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షో నిర్వహిస్తారని తెలిపారు. ఎన్నికల్లో భాగంగా రోడ్ షోలో నిర్వహించాల్సిన వ్యూహాలపై చర్చించారు. నాగర్‌కర్నూల్ పట్టణం, చుటు పక్కల గ్రామాల కార్యకర్తలు పాల్గొనే విధంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థినులను సత్కరించిన కళాశాల బృందం



నవతెలంగాణ- కొల్లాపూర్

నిన్న విడుదలైన తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో కొల్లా పూర్ ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల తరపున అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థినిలకు గురువారం బి.కళ్యాణి సీఈసీ సెకండ్ ఇయర్ 915/1000, జి.గాయత్రి, ఎంపీసీ ఫస్ట్ ఇయర్, అలాగే పౌరశాస్త్రంలో 100కు 99 మార్కుల ను సాధించిన ఎస్‌డి.సమ్రీన్ సీఈసీ సెకండియర్ విద్యార్థినిలను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వినయ్‌కుమార్ శాలువాతో సత్కరించి ప్రోత్సాహక నగదును బహుకరించారు. విద్యార్థినిలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాల ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ మొదటి సంవత్సరంలో జాహ్నవి సత్తా

నవతెలంగాణ -కల్వకుర్తి



కల్వకుర్తి పట్టణానికి చెందిన అబ్బవత్తిని జాహ్నవి ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో సత్తా చాటింది. పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే ప్రభుత్వ గురుకుల పాఠశాలలో పదో తరగతి వరకు చదివిన ఆమె ఇంటర్ మొదటి సంవత్సరం హైదరాబాదులోని శ్రీ చైతన్య కళాశాలలో చదివింది. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో 440మార్కులకు గాను 437 మార్కులు సాధించి సత్తా చాటింది. రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించడంతో కళాశాల యాజమాన్యంతో పాటు విద్యార్థిని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆమెను అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకుసాగి మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు కోరారు. ఇంగ్లీష్‌లో 80మార్కులకు 78 మార్కులు సాధించింది. సంస్కృతం సబ్జెక్ట్‌లో 100మార్కులకు 99 మార్కులు సాధించింది మిగతా అన్ని సబ్జెక్టులలో నూటికి నూరు శాతం మార్కులు సాధించి సత్తా చాటింది.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మహేష్ యాదవ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కొట్ర గేటు సమీపంలో నిన్న సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహేష్ మృతి చెందిన విషయం తెలిసింది. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న మహేష్ భౌతికకాయాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సంజీవ్ యాదవ్ ఉన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో మోడీ చెలగాటం

- రాష్ట్ర నాయకులు జర్నలిస్ట్ కె.వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-అచ్చంపేట

నిరుద్యోగుల జీవితాలతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెలగాటం ఆడుతున్నారని, ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ ఉద్యోగాల భర్తీపైన ఎందుకు లేదని సీనియర్ జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు మల్లయ్య ప్రశ్నించారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ డివిజన్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ప్రాముఖ్య జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగ యువకులకు హామీ ఇచ్చింది. 10ఏండ్లు కావస్తున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయకుండా నిరు ద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడడం సరైన పద్ధతి కాదన్నారు. కులం, మతం పేరుతో చిచ్చు పెడుతూ అధికారం దక్కించుకుంటుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటీకరణ చేస్తూ ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టే కుట్ర జరుగుతుంద న్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ క్యాలెండర్‌ని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి శివవర్మ, డివిజన్ అధ్యక్షులు కిరణ్, ప్రధాన కార్యదర్శి సునీల్, శివరాం, శివశంకర్, అరుణ్, నాయకులు శివ, కిరణ్ సాయి అజయ్ శీను, రాజు ఉన్నారు.

నల్లమల్లను పర్యటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం..

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-అచ్చంపేట

ప్రకృతి అందాలకు నిలయం నల్లమల్ల ప్రాంతం. అచ్చంపేట నియోజకవర్గాన్ని పర్యటక హబ్‌గా అభివృద్ధి చేస్తామని, వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, లోక్‌సభ ఎన్నికల్లో తనను అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం పదర మండలం మద్దిమడుగు క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజుతో కలిసి ప్రచార ర్యాలీని ప్రారంభించారు. పదరా, అమ్రాబాద్ మండలాల్లోని ఇప్పలపల్లి, మారడుగు, ఉడిమిళ్ళ, చిట్లంకుంట వంకేశ్వరం, పదర, అమ్రాబాద్, మన్ననూరు గ్రామాలలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. అమ్రాబాద్ మండల కేంద్రంలో రోడ్ షోలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ అభ్యర్థిగా తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే మీ గొంతుగా పార్లమెంటులో వినిపిస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు, ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రాంబాబు నాయక్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఉపాధి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

- వ్య.కా.సం. జిల్లా అధ్యక్షులు అంజనేయులు




నవతెలంగాణ-కల్వకుర్తి

ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండలంలోని ఎల్లికల్ గ్రామ సమీపంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుతో కలిసి గురువారం వెళ్లారు. ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడితో తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని మండిపడ్డారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలికి రోజు కూలి రూ.600 చెల్లించాలని, అలాగే ఏడాదిలో 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

అనుమతి లేకుండా అక్రమ వెంచర్..

- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి



నవతెలంగాణ - ఉప్పునుంతల

వ్యవసాయ భూములను నివాస ప్రాంతాలుగా మార్చడం కోసం నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. అనధికార వెంచర్లపై కఠిన చర్యలు తీసుకునే నాదుడే లేకపోవడంతో ఒక వెంచర్ పాతిక ప్లాట్లుగా నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం లక్ష్మాపూర్(పీ.జీ)గ్రామంలో బీటీరోడ్డు పక్కన నివాస గృహాల మధ్యలో ఉన్న ఒక ఎకరా 20 గుంటల వ్యవసాయ భూమిలో రాళ్లు పాతి పెయింట్ వేసి క్రమ సంఖ్య నెంబర్లు వేసి సెటర్ బిట్లు, ప్లాట్లు, రోడ్లు వదిలి రియల్ దందా కొనసాగుతోంది. ప్లాట్ల యజమాని గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారం అగ్రికల్చర్ భూములను నాన్ అగ్రికల్చర్ భూములుగా మార్చకుండానే ఇష్టారా జ్యంగా వెంచర్లు ఏర్పాటు చేస్తున్నట్లు విమర్శలు ఎల్లువెత్తుతున్నాయి. ప్లాట్లు కొనుగోలుదారులకు విక్రయించి ఒక కుంట రెండు కుంటల చొప్పున ధరణిలో



పట్టా చేస్తామన్నట్లు గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. కొంతమంది రెవె న్యూ అధికారుల అండదండలతోనే వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అనుమతి లేకుండా వెంచర్లు ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర గండి పడుతుంది. అనుమతులు లేని వెంచర్లపై అధికారులు కొరడ ఝులిపిస్తూనే అమాయకులు వారి ఉచ్చులో పడకుండా జాగ్రత్త తీసుకునే అవకాశం ఉంది. అప్రమత్తమైన గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంచర్ సందర్శించి ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లు చేసిన వెంచర్ యజమానులకు నోటీసులు ఇచ్చారు.

పర్మిషన్ లేకుండా ఇండ్ల నిర్మాణాలు చేపట్టరాదు..



ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇండ్ల నిర్మాణాలు చేపట్టరాదు. వ్యవసాయ భూమిని నాలా కన్వర్షన్‌కి మార్చుకొని డీటీసీపీ పర్మిషన్ పొంది ఉండాలి. ధరణి రిజిస్ట్రేషన్ 5గుంటలు పైన ఉంటే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. కానీ ఒక గుంట ధరణిలో రిజిస్ట్రేషన్ కొరకు వస్తే ల్యాండ్ సైటును రెవెన్యూ నుంచి సందర్శించి భూమి రిజిస్ట్రేషన్‌కు అర్హులు అయితే రిజిస్ట్రేషన్ చేస్తాం, నిబంధనలకు విరుద్ధమైతే రిజిస్ట్రేషన్ చేయకుండా నిలిపివేస్తాం.

- శ్రీకాంత్, తహసిల్దార్ ఉప్పునుంతల

వెంచర్ ఏర్పాటు చేసింద్రు వాస్తవమే..



లక్ష్మాపూర్ (పి.జి) గ్రామ పరిధిలో వెంచర్ ఏర్పాటు చేసింద్రు వాస్తవమే. గ్రామపంచాయతీని ఎలాంటి అనుమతులు కోరలేదు. గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా లే-అవుట్ నిర్మాణం చేపట్టారు. పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా లే-అవుట్లు చేయడం చట్ట విరుద్ధం కనుక వెంచర్ యజమానులకు గ్రామపంచాయతీ నుండి నోటీసులు ఇవ్వడం జరిగింది.

- నరసింహా, లక్ష్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి

ఎన్నికల సాధారణ పరిశీలకులుగా రుచేష్ జైవన్షి

- ఎన్నికల సాధారణ పరిశీలకులకు స్వాగతం పలికిన కలెక్టర్

నవతెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రానికి చేరుకున్న నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు (జనరల్ అబ్జర్వర్) రుచేష్ జైవన్షిను గురువారం అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. నాగర్‌కర్నూల్, పార్లమెంటు నియోజకవర్గానికి నియమించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులుగా రుచేష్ జైవన్షి, 2009 బ్యాచ్ మహారాష్ట్రకు చెందిన ఐఏఎస్ అధికారి, సాధారణ పరిశీలకులు పార్లమెంట్ నియోజకవర్గ స్థానం యొక్క ఎన్నికల సరళిని పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. సాధారణ పరిశీలకులు ఎన్నికలు ముగిసేవరకు, జిల్లాలో అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి, గద్వాల, అల్లంపూర్ నియోజకవర్గాల ఎన్నికల పర్యవేక్షణ పరిశీలిస్తారని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణకై కొనసాగుతున్న ఏర్పాట్ల గురించి జనరల్ అబ్జర్వర్‌కు కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో చేపట్టిన చర్యల గురించి తెలిపారు. గురువారం చివరి రోజు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కొనసాగిన నామినేషన్ల ప్రక్రియను సాధారణ పరిశీలకులు రుచేష్ జైవన్షి పరిశీలించి, పలు సూచనలు అందజేశారు. జనరల్ అబ్జర్వర్ రుచేష్ జైవన్షి సెల్ నెంబర్ 8790015179, వాట్సప్ ద్వారా కానీ మెసేజ్ రూపంలో కానీ అభ్యర్థులు, ప్రజలు ఎవరైనా సమాచారం ఇవ్వొచ్చన్నారు. **Email id - observernagarkurnool@gmail.com** మెయిల్ ఐడి ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. సోమశిల పర్యాటక అతిథి గృహంలో ప్రతిరోజు ఉదయం 11గంటల నుండి 12గంటల సమయంలో నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అబ్జర్వర్లు పార్లమెంటు నియోజకవర్గంలో అందుబాటులో ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని, నిర్ణీత సమయాలలో పరిశీలకులను సంప్రదించవచ్చని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు.



ఈవీఎంల కమిషనింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్

నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఐడీఓసీ సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని 117 సెక్టోరియల్ అధికారులకు శిక్షణ నిర్వహించారు. సెక్టోరియల్ అధికారులకు ఈవీఎంకు సంబంధించి కమిషనింగ్, సీలింగ్‌లపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి, కలెక్టర్ ఉదయ్ కుమార్ పాల్గొని అధికారులకు గల సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎమ్)లకు సంబంధించి పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తూ.చ. తప్పకుండా ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. తదనంతరం ప్రిసిడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రెసిడెంట్ ఆఫీసర్‌లకు ఈవీఎంలపై శిక్షణ ఏర్పాటు ఎన్నికల విధులపై ఈవీఎంల పనితీరుపై పూర్తి అవగాహన కల్పించారు. మొదటి



విడత శిక్షణ పూర్తి అయిందని అధికారులు తెలిపారు.

దోమలు పుట్టకుండా చూసుకుందాం - మలేరియాను తరిమికొడదాం

- డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ అధికారి డా.రవి కుమార్

నవతెలంగాణ-కందనులు

దోమలు పుట్టకుండా చూసుకుందాం-మలేరియాను తరిమికొడదామని డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ అధికారి డా.రవి కుమార్ అన్నారు. గురువారం మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా అవగహన ర్యాలినీ జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మలేరియా నివారణకు ప్రతి ఒక్కరికి అవగహన కలిగి ఉండాలన్నారు. మలేరియా జ్వరం ఇది 'ప్లాస్మోడియం' అనువరాన్నజీవి మనుషుల రక్తంలోకి ప్రవేశించడంతో వస్తుందన్నారు. ఈ జ్వరం అనాఫిలిస్ దోమకాటు ద్వారా ఒకరి నుండి ఒకరికి సంక్రమిస్తుందన్నారు. మలేరియా జ్వరం ప్రధానంగా జూన్ నుండి నవంబర్ మధ్యకాలంలో ఎక్కువగా వ్యాపిస్తుందన్నారు.

మలేరియా జ్వర లక్షణాలు:

చలితో కూడిన తీవ్రమైన జ్వరం. రోజు విడిచి రోజు జ్వరం, తలనొప్పి, ఒంటి నొప్పులు, వాంతి వచ్చునట్లుండుట (వికారం), అలసట, నీరసం, రక్తహీనత.

మలేరియా నిర్ధారణ పరీక్షలు:

ఎలాంటి జరమైన మలేరియాకావచ్చు. జ్వర పీడితులు ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వ్యాధి నిర్ధారణకు రక్తపరీక్ష చేయించుకోవాలి. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోను, ప్రభుత్వ ఆస్పత్రిలోను మలేరియా నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు. తక్షణమే ఫలితాన్నిచ్చు **Rapid Diagnostic Test (RDT)**, పీహెచ్‌సీల లోను ఆస్పత్రులలోను అందుబాటులో ఉన్నది. దోమల నియంత్రణ చర్యలు మలేరియా జ్వరం 'అనాఫిలిస్' జాతికి చెందిన దోమల వల్ల ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తుంది. 'అనాఫిలిస్' దోమలు మంచినీరు నిలువలు అనగా వర్షపు నీటి గుంటలు, మూతలు లేని నీటి ట్యాంకులు, సంపులు, ఓవర్హెడ్ ట్యాంకులు, వ్యవసాయ ప్రాజెక్టుల ప్రాంతంలో ప్రవాహ ఉధృతి తగ్గిన తరువాత ఏర్పడిన నీటి గుంటలు, వంటి పొలంలో ఏర్పడిన నీటి గుంటలు మొదలగు వాటిలో బాగా పెరుగుతాయి. మానవ ఆవాసాలకు దగ్గరలో వ్యర్థపు నీటి నిలువలు లేకుండా జాగ్రత్త పడాలి. తొలగించుటకు వీలుకాని నీటి నిలువలపై వారానికొకసారి



'టెమిఫాస్' లాంటి క్రిమిసంహారకాలను పిచికారి చేయాలి. వాడి నిరువయోగమైన ఇంజిన్ ఆయిల్‌ను కూడా ఈ నీటి నిలువలలో చల్లడం వల్ల దోమ లార్వా పెరిగే అవకాశం తగ్గుతుంది. దోమకాటు నుండి వ్యక్తిగత రక్షణ చర్యలు దోమ కాటుకు గురి కాకుండా దోమ తెరలలో నిద్రించాలి. ఇంటి ద్వారాలకు, కిటికీలకు మెష్లను బిగించుకోవాలి. పిల్లలకు పూర్తిగా శరీరాన్ని కప్పి ఉంచే దుస్తులను వేయాలి. సాయంత్రపు వేళలలో 6గంటల నుండి 7గంటల మధ్య ఇంటి ద్వారాలు, కిటికీలు మూసి ఉంచాలి. దీని వల్ల ఇంటిలోనికి దోమల ప్రవేశాన్ని కొంత మేరకు నియంత్రించొచ్చు. రాత్రిపూట ఇంటిలో ఆరబెట్టిన వేపాకు, తులసి ఆకులతో పొగబెట్టుకోవాలి. అందువలన దోమలు పారిపోతాయి. ఇంటిలో, ఇంటి పరిసరాలలో మూతలు లేని ఎలాంటి నీటి నిలువలు లేకుండా చూడాలి. ఓవర్హెడ్ ట్యాంకులపై, సంపులపై తప్పక మూతలు ఉంచునట్లు జాగ్రత్త పడాలి. సెప్టిక్ ట్యాంకు గాలి గొట్టాలకు జాలీలు అమర్చుకోవాలి. పాత టైర్లు, తాగేసిన కొబ్బరి బోండాలు, వాడకంలో లేని రోళ్ళు, డిస్పోజబుల్ టీ కప్పులు, గ్లాసులు మొదలగు వాటిని ఆరుబయట ఉంచరాదు. అందులో నీరు చేరి దోమల పెరుగుదలకు దోహదపడుతాయి. మలేరియా వ్యాధి సోకినప్పుడు, దోమలను చంపుటకు ప్రజారోగ్య శాఖ నిర్వహించుమందుల పిచికారి కార్యక్రమానికి సహకరించి విధిగా ఇండ్లలో స్ప్రే చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి నర్సింహ, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్.శ్రీనివాసుల, స్థానిక మెడికల్ ఆఫీసర్ నారాయణస్వామి, పర్యవేక్షణా అధికారి కేశవులు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో జడ్పీటీసీ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోనిలోని పాతయాపట్లలో లావుడియా చంద్రునాయక్ దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుని వివాహ వేడుకలో జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య పాల్గొని వధూవరులను దీవించారు. ఈ కార్యక్రమంలో పాతపట్ల మాజీ సర్పంచ్ సీతారాం నాయక్, కొత్తపట్ల ఉప సర్పంచ్ మల్లయ్య, మారేడు దీన్నే ఉపసర్పంచ్, శ్రీధర్ రావు, చంద్రమండ తండా ఉపసర్పంచ్, రవి నాయక్, ఎం.నాయక్, రామచందర్, పి.మేఘ్యు నాయక్, నరసింహ నాయక్, హేమ్లా నాయక్, బుడ్డా నాయక్, సోమని నాయక్, లాలు నాయక్, మనీయా, పీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భరత్‌ను గెలిపించి మోడీకి బహుమతిద్దాం : గుజరాత్ ముఖ్యమంత్రి

నవతెలంగాణ-కందనూలు

దేశంలో మోడీ గాలి వీస్తుందని ఈసారి 400 సీట్లు సాధించి మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా ప్రసాద్ నామినేషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నల్ల వెల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ దేశంలో ఆధారం లేని అభాగ్యులకు ఆధారం, గ్యారెంటీ నరేంద్ర మోడీ అన్నారు. దేశంలో అవినీతి అక్రమాలను అరికట్టడం, ధరల నియంత్రణ, దేశ అభివృద్ధిలో మోడీ ప్రధాన భూమిక పోషించి దేశాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. ప్రపంచంలోనే భారతదేశానికి ఒక గుర్తింపు తీసుకువచ్చి ప్రపంచ దృష్టిని భారతదేశం వైపుకు మలిపిన గొప్ప నాయకులు నరేంద్ర మోడీ అని అభివర్ణించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ నీతికి నిజాయితీకి మారుపేరుగా గత మూడు దశాబ్దాలుగా రాజకీయాలలో ఉన్న పోతుగంటి రాములు ఎమ్మెల్యేగా, ఎంపీగా ఈ ప్రాంతంలో మంచిపేరు సంపాదించారన్నారు. నాగర్‌కర్నూల్ బీజేపీ అభ్యర్థిగా ఆయన తనయుడు పోతుగంటి భరత్ ప్రసాద్‌ను బీజేపీ నాగర్‌కర్నూల్ స్థానాన్ని కేటాయించిందని ఆయనను ఎంపీగా గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు, నియోజకవర్గ ఇన్చార్జ్ దిలీపాచారి, డీసీసీబీ డైరెక్టర్, ఏపీ రాష్ట్ర నాయకులు జక్కా రఘునందన్ రెడ్డి, ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



భరత్ ప్రసాద్ మూడో సెట్ నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి బీజేపీ అభ్యర్థిగా పోతుగంటి భరత్ ప్రసాద్ గురువారం తన మూడో సెట్టు నామినేషన్ పత్రాన్ని పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్ కుమార్‌కు అందజేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద పార్లమెంట్ సభ్యులు పి.రాములు మాట్లాడుతూ భరత్ ప్రసాద్ మూడో సెట్ నామినేషన్‌కు హాజరైన పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థిగా గీత నామినేషన్



అచ్చంపేట : నాగర్‌కర్నూల్ లోక్‌సభ ఎన్నికలలో ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థిగా అచ్చంపేటకు చెందిన గాలిముడి గీత గురువారం నామినేషన్ దాఖలు చేశారు. యువతి యువకులు రాజకీయాల్లోకి రావాలని, మన ప్రాంతాన్ని మనమే పాలించాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చినట్లు ఆమె తెలిపారు. తనకు ఒకసారి అవకాశం ఇస్తే నల్లమల్ల ప్రాంత ప్రజల సమస్యలను పార్లమెంటులో గళం వినిపిస్తానని హామీ ఇచ్చారు. నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు నన్ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

నిత్య అన్నదానానికి విరాళం



అచ్చంపేట : శ్రీశైలం ఉత్తర ద్వారంగా ప్రసిద్ధి చెందిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో నిత్య అన్నదానం నిర్వహించడం జరుగుతుంది. పెనిమిళ్ల వాస్తవ్యులు రేజింతల అనంతమ్మ. భర్త కీర్తిశేషులు జంగయ్య జ్ఞాపకార్థకంగా వారి పెద్ద కుమారుడు, కోడలు సత్యనారాయణ ధర్మపత్ని పుష్పలత చిన్న కుమారుడు, కోడలు వెంకటేశ్వర్లు ధర్మపత్ని అరుణలు గురువారం స్వామి వారిని దర్శించుకు న్నారు. నిత్య అన్నదాన నిర్వహణకు నా వంతు సహాయంగా రూ.25,116 విరాళని చైర్మన్ కందూరి సుధాకర్ అందజేశారు. ఉమామ హేశ్వరం అభివృద్ధికి, నిత్య అన్నదానానికి దాతలు ముందుకు రావాలన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



మే నెల 13న సార్వత్రిక (లోక్ సభ) ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయనున్నట్లు ఎన్నికల అధికారి/ కలెక్టర్ బీ.ఎం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో పురుషులు 1,25,639 మంది, మహిళలు 1,30,978 మంది, ఇతరులు 11 మొత్తం 2,56,628 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలంపూర్ నియోజకవర్గంలో పురుషులు 1,17,997 మంది, మహిళలు 1,21,074 మంది, ఇతరులు 08 మొత్తం 2,39,079 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఈ నెల 26 నుంచి 30 వరకు (05) రోజులపాటు ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు ఓటర్లకు స్లిప్పులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరూ అధికారులకు సహకరించాలని కోరారు.

అందరికీ ఉపాధి పనులు కల్పించాలి

- వ్య.కా.స జిల్లా కార్యదర్శి రేపల్లి దేవదాస్



ఉండవల్లి : ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డున్న కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లి దేవదాస్ కోరారు. గురువారం మండల కేంద్రంలో కూలీలకు పనులు కల్పించాలని ఉపాధి సిబ్బందికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాల్లో కూలీలకు పూర్తిస్థాయిలో పని కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కూలీలకు పనులు కల్పించకుండా వివక్షత చూపుతున్నారని విమర్శించారు. పనులు గుర్తించకుండా కూలీలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. కూలీల సమస్యలపై ఎంపీడీవో తో ఫోన్లో మాట్లాడగా ఆయన తక్షణమే స్పందించి కూలీలకు పనులు కల్పిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏదన్నా, సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, కూలీలు లక్ష్మీదేవి, మహాలక్ష్మి, రాజేశ్వరి, మహేశ్వరి, రవి తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై రైతులకు అవగాహన



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామ రైతు వేదికలో గురువారం యూత్ ఫర్ యాక్షన్, కృషి విజ్ఞాన కేంద్రం,మదనాపురం , జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగుపై రైతులు , శాస్త్ర వేత్తల చర్చ గోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త త్రయంబక్ ఖోగారే కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ విభాగం రాజేంద్ర కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ విస్తరణ విభాగం జీ.భవానీ, జయశంకర్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిలా, కృషి విజ్ఞాన కేంద్రం హార్టికల్చర్ విభాగం సురేష్, జిల్లాలోని వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సోదరులు, వ్యవసాయ కుటీర పరిశ్రమ నిర్వాహకుల తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త ఖోగారే మాట్లాడుతూ చిరుధా న్యాల సాగుపై భారత ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని నెలకొల్పిందని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా చిరుధాన్యాలపై రైతు సోదరులకు అవగాహన కల్పిస్తూ చిరుధాన్యాల సాగును పెంపొందించడమే కృషి విజ్ఞాన కేంద్రాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లా డుతూ ఒకప్పుడు జిల్లాల్లో అత్యధిక విస్తీర్ణంలో సాగయ్యే జొన్న పంట రానురాను విస్తీర్ణం తగ్గిపో తుందని, ప్రతి రైతు సోదరులందరూ వరి వైపు మొగ్గు చూపిస్తున్నారన్నారు. జొన్న సాగును పెంపొందించడానికి వ్యవసాయ శాఖ కృషి చేస్తుం దని తెలిపారు. రైతు సోదరుల మరణాలు గమనించి నట్లయితే చాలామంది గుండె , క్యాన్సర్ వంటి రోగాలతో అత్యధికంగా మరణిస్తున్నారన్నారు. మంచి ఆహార ఉత్పత్తులు, పోషక విలువలు కలిగిన చిరుధాన్యాల సాగే రైతు సోదరులకు, సమాజానికి మేలు చేస్తుందని తెలిపారు. రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ జొన్న, సజ్జ, రాగులు కొర్ర సాగుపై పూర్తి వ్యవసాయ సమాచారం, సాగు సమాచారాన్ని అందించారు. జొన్న , రాగులకు వ్యవసాయ మార్కె ట్లో అత్యధిక డిమాండ్ ఉన్నదని, నారాయణపేట జిల్లాకు అనుకూలమైన మహారాష్ట్ర జొన్న వెరైటీలను సాగు చేసి 18 నుంచి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి అయ్యే అవకాశం జొన్న పంట లో ఉందన్నారు. రైతులు ఆ వైపుగా మొగ్గు చూపాలన్నారు. రాగులు, సజ్జలు కూడా అదే మొత్తంలో సాగు చేయాలని, రైతులు మార్కెట్‌కు అనుకూలంగా పంటలు పండించినట్లయితే వారు బాగుపడి సమాజానికి కూడా మంచి వ్యవసాయ ఉత్పత్తులను అందించడం జరుగుతుందని వివరించారు. రైతులు ఎవరూ బయట మార్కెట్లో కూరగాయలు కొనకుండా వారి కూరగాయలను వారే పండించుకునట్లయితే ఆరోగ్యవంతమైన జీవనం గడపవచ్చునని అన్నారు. అనిలా మేడం చిరుధాన్యాలు పై మంచి అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో వివిధ చిరు ధాన్యాలు ఆహార ఉత్పత్తు లను స్టాల్‌గా ఏర్పాటు చేశారు. ఆసక్తి గల రైతులు తమ సందేహాలకు శాస్త్రవేత్తలను ప్రశ్నలు అడిగి వివరణ తీసుకోవడం జరిగింది. చిరు ధాన్యాల సాగు పై ఎఫ్ పి ఓ సంస్థ లు వారి అనుభవాలను రైతులతో పంచుకున్నారు.

విద్యాశాఖ మంత్రిని నియమించాలి : ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖకు మంత్రి నియమించకపోవడంతో విద్యారంగా సమస్యలపై సమీక్షించే వారే లేరని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన విద్యాశాఖ మంత్రిని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ఏడు సంవత్సరాలుగా దాదాపుగా రూ.7920 కోట్ల ఉపకార వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని , దీంతో పెద విద్యార్థులు చదువులకు దూరమయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపకార వేతనాలు పెండింగ్లో ఉండటంతో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వారిని వేధిస్తునారని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ 5840 కోట్లు బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు.పెండింగ్లో మెస్ కాస్మోటిక్ బిల్లులు ఉంచి నాణ్యమైన ఆహారాన్ని ఏ విధంగా ఆశించవచ్చు అని ప్రశ్నించారు. వసతీ గృహాల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు ఇతర సిబ్బందికి సంబంధించిన ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఐటీఐ కళాశాలకు పునాదుల పడి పది సంవత్సరాల పూర్తయిన భవన నిర్మాణం పూర్తిచేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఐటీఐ బాలసదనం కళాశాల వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, వారిపై పర్యవేక్షణ చేయాల్సిన అధికార యంత్రం స్తబ్దంగా ఉండటం సరైనది కాదన్నారు . నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో ఇక్కడ ఉన్న విద్యార్థులు వేరే ప్రాంతాలకు వలస పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జిల్లాను సమగ్ర విద్యారంగా అభివృద్ధి కోసం చేయడం కోసం ఎస్ఎఫ్ఐ నిరంత పోరాటాలు చేస్తుందని , ఆ పోరాటాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డీ కిరణ్, కన్వీనర్ , కో కన్వీనర్ లు అంజి, శివకుమార్ నాయకులు పరుశురాం, కిరణ్ , పార్థు, కార్తీక్, అనిల్ , నరేందర్ , వెంకటేష్ వివిధ మండలాల కార్యకర్తలు, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లాఅధ్యక్షులు ఉప్పేర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కే ఉంది

- కాంగ్రెస్‌ను గెలిపించాలి
- హామీలు నెరవేర్చడంలో బీఆర్ఎస్ విఫలం
- మంత్రి జూపల్లి కృష్ణారావు



అలంపూర్ : ప్రజలను ఓటు అడిగే హక్కు నైతిక హక్కు కాంగ్రెస్ కు మాత్రమే ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం అలంపూర్ నియోజకవర్గ కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని సంపత్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 200 యూనిట్ల విద్యుత్‌ను, మహిళలకు ఉచితం బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించేందుకు 10 లక్షల రూపాయల పథకాన్ని అమలు చేసిందని,మిగిలిన ఐదు లక్షల రూపాయలతో నిర్మాణం, రైతు రుణమాఫీ కింద రెండు లక్షల రూపాయల మాఫీ వంటి హామీలను కూడా ఎన్నికల అనంతరం అమలు చేయనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండి నిరుద్యోగ భృతి, డబల్ బెడ్‌రూమ్ ఇళ్లను, రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ గతంలో పేదలకు భూములను పంచడం జరిగిందని, ఇంద్రమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టిందని, రుణమాఫీ చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి మల్లు రవిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అంతకు ముందు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను, పెద్ద దర్గా లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్రసన్నకుమార్, ఇస్మాయిల్, అడ్డాకుల రాము, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.9.58 లక్షలు సీజ్

జోగులాంబగద్వాల : లోక్ సభ ఎన్నికల కోడ్‌లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలో, సరిహద్దు చెక్ పోస్టులలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీల్లో భాగంగా గురువారం రూ.9,58, 290లను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి అప్పగించినట్లు ఎస్పీ రితిరాజ్ తెలిపారు. గట్టు మండల కేంద్రంలో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.1,72,000, బల్గేర చెక్ పోస్ట్ దగ్గర రూ.65,500, ఐజ పట్టణం లో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.90,000, మల్దకల్ మండల కేంద్రంలో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.70,000, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో జింకలపల్లి స్టేజి దగ్గర చెపట్టిన వాహన తనిఖీలో రూ.2,50,000, గద్వాల్ పట్టణంలో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.2,60,000, ఆలంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నీ ర్యాలం పాడు చెక్ పోస్ట్ దగ్గర చేపట్టిన వాహన తనిఖీలో రూ.50,790 మొత్తం రూ.9,58,290 ఎలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని, ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు , పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకువెళ్లాలని ఎస్పీ సూచించారు.

ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ



నారాయణపేటటౌన్‌లో..

నారాయణపేటటౌన్ : ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి అవగాహన ర్యాలీని జెండా ఊపి జిల్లా వైద్యశాఖ అధికారిని డాక్టర్ కే. సౌభాగ్య లక్ష్మి ప్రారంభించారు. ఆర్డీవో కార్యాలయం నుంచి పాత బస్టాండ్, వీర సావర్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో డాక్టర్ కే. సౌభాగ్యలక్ష్మీ మాట్లాడుతూ మలేరియా వ్యాధి అనేది ఆడ అనాఫిలిస్ దోమవల్ల వ్యాప్తి చెందుతుందని, ఈ వ్యాధిని నివారించడానికి ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారంను డ్రై డేగా పాటించాలని అన్నారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధిని నివారించ వచ్చునని అన్నారు. ప్రతి ఆశా కార్యకర్త తమవ ంతుగా దోమల వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, మెదడువాపు, ఫైనేరియా తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మలేరియా వ్యాధికి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఆస్పత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఉప కేంద్రాలలో ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం లు, ఆశాకార్యకర్తలు జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలను సేకరించాలని సూచి ంచారు. మలేరియా వ్యాధి లక్షణాలు ముఖ్యంగా చలితో కూడిన జ్వరం వళ్ళు నొప్పులు, ఆకలి మందగి ంచడం వంటి లక్షణాలు కలిగి ఉంటాయని తెలి పారు. మలేరియా వ్యాధి నిర్మూలనకు సబ్ యూనిట్ అధికారి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. శైలజ, డీ ఐ ఓ, వైద్యాధికారులు డాక్టర్ బాలాజీ రావు, డాక్టర్ నరసింహ రావు సగరి, ఎం.ఎల్.హెచ్.పీ లు డాక్టర్ శృతి, డాక్టర్లు నవ్య దీప్తి, శిరీష, అర్చన, ఎంపీహెచ్ ఈవో లు గోవిందరాజు, విజయ్ ప్రకాష్, శ్రీధర్, ఎస్టిఎల్ఎస్ హెల్త్ అసిస్టెంట్లు గోవిందరావు, బుగ్గేష్, ఎం పీ హెచ్ ఎస్ అనితరాణి, యాదమ్మ, ఏఎన్ఎంలు శివ శేషమ్మ జయంతి, పుష్పలత , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : తాగునీరు, వంట పాత్రలపై ఎప్పటికప్పుడు మూత ఉంచి శుభ్రంగా ఉంచుకోవాలని ఊట్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భవానీ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. మలేరియాపై ప్రతి ఒక్కరూ కలిగి అవగాహన ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, తాగునీటి పాత్రలను వంట చేసే పాత్రలను ఎప్పటికప్పుడు మూత ఉంచి శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దీంతో మలేరియా, బోదకాలు, డెంగ్యూ ,చికున్‌గున్యా, మెదడువాపు వంటి వ్యాధు లను నివారించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ , పర్యవే క్షకులు మణిమాల, కార్యకర్తలు కవిత , మహేశ్వరి, నర్సింగ్ ఆఫీసర్ రాజేశ్వరి, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఎల్‌టీ బాలరాజు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : ప్రపంచ మలేరియా దినోత్సవంను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఇందిరా గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ శ్రావణి, డాక్టర్ హర్షిత ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడుతూ నీటి నిల్వలో ఆయిల్ బ్లాక్‌ను వినియోగించడం తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండ చూసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా చూసుకోవాలి, దోమల నివారణకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాల ప్రాంతంలో, వారి ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు.మలేరియా సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.కార్యక్రమంలో ఎం. ఎల్. హెచ్.పీ అరవింద్, వెంకటయ్య, స్వరూప, అనురాధ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

జోగులాంబ గద్వాల : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం పాత డీఎంహెచ్ఓ ఆఫీస్ నుంచి ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శశికళ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ పలు నినాదాలతో పాత బస్టాండ్ వరకు కొనసాగించారు. డీఎంహెచ్ఓ మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచనల మేరకు.. 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు అందరూ కృషి చేయాలని, అన్ని గ్రామాలు, పట్ట ణాల యందు నీటి నిల్వలు ఉండ కుండా ప్రతి శుక్రవారం ప్రతి ఒక్కరూ డ్రై డే నిర్వహించాలని ఆశా కార్యకర్తలకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఎన్ ప్రోగామ్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, డాక్టర్ జీ. రాజు, సీహెచ్ ఓ రామకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి, సీసీ వెంకటేష్ ,జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్యాంసుందర్, మక్బుద్, గద్వాల అర్బన్ సెంటర్స్ లక్ష్మీ , పార్వతమ్మ హనుమంతు, నర్సింలు, అబ్రహం, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ , ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మరికల్‌లో..



ఊట్కూర్‌లో..



జోగులాంబ గద్వాలలో..

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన ..
అవుసలోనిపల్లి ఆణిముత్యం అక్షిత

- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



ఊట్కూర్ : మండలంలోని అవుసలోనిపల్లి గ్రామానికి చెందిన వడ్డేమాన్ అక్షిత బైపీసీలో 440 మార్కులకు గానూ 436 మార్కులు సాధించింది. దీంతో విద్యార్థిని తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అక్షయ పరచల సాయి చదువు మహాత్మా జ్యోతి పూలే గురుకులపాఠశాల కోటకొండలో విద్యాభ్యాసం చేసినట్లు పేర్కొన్నారు. ఇంటర్మీ డియట్ ఊర్కొండలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల కళాశాల చదివినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



నారాయణపేటటౌన్ : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట జిల్లా పరిధిలోని అన్ని చెక్ పోస్ట్ లలో వాహనాల తనిఖీలు ముమ్మరం చేసినట్లు ఎస్పీ యోగేష్ గౌతం తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున చెక్ పోస్టల దగ్గర ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లరాదని, ఒకవేళ తీసుకెళ్తే వాటికి సంబంధించిన రసీదు లేక తగిన పత్రాలు కలిగి ఉండాలన్నారు. లేనిచో వాటిని సీజ్ చేయనున్నట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి అక్రమ డబ్బు, మద్యం, బంగారం, తదితర విలువైన వస్తువులు రవాణా చేయరాదని పేర్కొన్నారు. అలా చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో..
5వతరగతి ప్రవేశానికి లాటరీ పద్ధతిలో ఎంపిక



నారాయణపేటటౌన్ : నారాయణపేటలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాలురలో ఎస్సీ, ఎస్టీ, బీసీ , ఓసీ కేటగిరీ విద్యార్థులకు లాటరీ ద్వారా ఎంపిక నిర్వహించారు. నారాయణపేట జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఎం.ఏ రషీద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్ఎల్‌సి టెమ్రిజ్ అధికారి మెహబూబ్‌నగర్ ఖవాజా బహౌద్దీన్, జమీర్ అహ్మద్ ఖాన్ విజిలెన్స్ అధికారి టెమ్రిజ్ మెహబూబ్ నగర్, మెహబూబ్ ఆలం ఖాన్ విజిలెన్స్ అధికారి, అబ్దుల్ సలీం అకడమిక్ కో-ఆర్డినేటర్ టెమ్రిజ్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నారాయణపేటలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఐదో తరగతికి సంబంధించి బీసీ'ఎస్సీ'ఎస్టీ'ఓసీకి మొత్తం127 దరఖాస్తులు రాగా 20 మంది విద్యార్థులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. మైనారిటీ రెసిడెన్షియల్ మక్తల్‌గర్ల్స్ స్కూల్‌లో 5వ తరగతి బీసీ'ఎస్సీ'ఎస్టీ' ఓసీకి మొత్తం 141 దరఖాస్తులలో 20 మంది విద్యార్థులు లాటరీ ద్వారా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆర్ఎల్‌సీ అధికారి ఖవాజా బహావుద్దీన్ మాట్లాడుతూ లాటరీ పద్ధతిలో ఎంపికైన విద్యార్థులు మే 2వ తేదీ వరకు తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సంబంధిత పత్రాలను అనుసంధానం చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ కోసం మైనారిటీ రెసిడెన్షియల్ కాలే జీలు, పాఠశాలల్లో అడ్మిషన్ పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఖవాజా మెహబూబ్ ఖాన్, మక్తల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్వేతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన ..
దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు

ధరూర్ : తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహాను దళిత జర్నలిస్టుల ఫోరమ్ వ్యవస్థాపకులు కాషాపోగు జాన్ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో స్టూడెంట్ రాష్ట్ర లీడర్ రాజ్‌కుమార్ సమక్షంలో గురువారం కలిశారు. ముందుగా మంత్రిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం సంఘం ఆదేశాల మేరకు.. దళిత జర్నలిస్టుల ఫోరమ్ గౌరవ అధ్యక్షులుగాఉండాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించి గౌరవ అధ్యక్షులుగా ఉండేందుకు అంగీకారం తెలిపారని పేర్కొన్నారు. అనంతరం దళిత జర్నలిస్టుల ఫోరమ్ కమిటీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగత్ ప్రకాష్ మహేష్ రాథోడ్, రాజు, మేఘరాజు నాయక్, వనపర్తి జిల్లా అధ్యక్షులు ధనుష్, జగత్ ప్రకాష్, కృష్ణ, మధు, మిల్సన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రెండో ర్యాంక్ సాధించిన
బల్గెర ఆణిముత్యం స్రవంతి



గట్టు : ఆసియా ఖండంలో విద్యలోనే వెనుకబడిన మండలం ఏది అంటేనే గుర్తు కొచ్చేది మొట్టమొదటిగా గట్టు మండలం. అలాంటి మండలంలో ఇటీవల వెలబడిన ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరం ఫలితాలలో గట్టు మండలంలోని బల్గెర గ్రామానికి చెందిన పూజారి శ్రీనివాసులు -సుచిత్ర దంపతుల కుమార్తె స్రవంతి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంక్ సాధించింది. వనపర్తి జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో బల్గేర స్రవంతి ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసీ గ్రూప్ లో 440/437 మార్కులతో రాష్ట్ర స్థాయిలోనే 2వ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గేర ఏసన్న విద్యార్థిని స్రవంతిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అక్షరాస్యతలో వెనుకబడిన గట్టు మండలంను తెలంగాణ రాష్ట్రం నివ్వెర పోయేవిధంగా విద్యార్థిని కష్టపడి చదివి రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించడం అభినందనీయమన్నారు.

విద్యార్థినికి ఘన సన్మానం..

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాలలో బైపీసీలో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన బల్గేర గ్రామానికి చెందిన పూజారి స్రవంతిని గ్రామ యువత శాలువా, పూలమాలతో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాసు బొజ్జయ్య నాయుడు, పీ. వీరేష్, నాగరాజు, టీచర్ వీరేష్, టీచర్ రాము, జూనియర్ అసిస్టెంట్ చిరంజీవి, గోవిందు,వీరేష్, వాటర్ మెన్ వీరేష్, బాసు నర్సన్న పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



గట్టులో..



ఉండవల్లిలో..

గట్టు : మండలంలోని మాచర్ల గ్రమైక్య సంఘం 1,2 మహిళా సంఘం సభ్యులు విలువైన ఓటును విధిగా ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఎలాంటి ప్రలోభాలు, గిఫ్టులకు లోబడకుండా కులం, జాతి, మతం, వర్గం,భాష , ఎటువంటి ఒత్తిడీలకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని మాచర్ల గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ శివ , వీవోఏ జమ్మన్న , ప్రకాష్, గ్రామ సంఘం అధ్యక్షురాలు , మహిళా సంఘం సభ్యులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడంలో ఓటర్ల పాత్ర కీలకమని, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల అభివృద్ధి అధికారి జవార్‌అన్నారు. గురువారం మండల కేంద్రంలో కూలీలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు తప్పకుండా ఓటు వేయాలని సూచించారు. మండల కేంద్రంలో ఓటు వేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ముందుకొచ్చి తమకి ఇష్టమైన అభ్యర్థికి ఓటు వేసేందుకు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వీలైనంత వరకు ఏమైనా సమస్యలుంటే మండల స్థాయి అధికారులకు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కోటేశ్వరమ్మ ,మహిళా సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.